## మాజీముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన డా. హరి రమాదేవి



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ హరి రమాదేవి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఎర్రవెల్లి లోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య మహిళా నేతల సమావేశంలో డా. హరి రమాదేవి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కలిసి ఏప్రిల్ 27న వరంగల్లో నిర్వహించే పార్టీ రజతోత్సవ సభ ఏర్పాట్ల గురించి మరియు మహిళా రిజర్వేషన్ల అమలు సందర్భంగా మహిళ నాయకురాళ్లకు కేసీఆర్ మార్గనిర్దేశం చేశారు.




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

శనివారం 19,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10


# పేదవాడి కన్నీటిని తుడవటానికి తీసుకువచ్చిన

# చట్టమే భూ భారతి









**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):**

గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ –బిలో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుండి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని, ఈ భూములకు భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లావెంకటాపూర్ మండలకేంద్రంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సిసిఎల్ఏ రెవెన్యూ బుద్ధ ప్రకాష్, జల్లా కలెక్టర్ దివాకరలతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పేదల కన్నీటిని తీర్చేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం అని అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేనిరాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తామన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూమి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని, గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి జ్ఞానోదయం కావడం లేదన్నారు. గతంలో 2020– ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతం లోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025–భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాస గృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్ఏ కార్యాలయంను అనుసంధానించే టోల్ ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. గిరిజన, గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. 2020 ధరణి చట్టంలో సాదాబైనమా అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందని అన్నారు. గతంలో రైతులు సాదా బైనామా కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న 9లక్షల 24 వేల దరఖాస్తులలో సరైన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తులో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ధరణి పార్ట్ బి లో ఉన్న ఆరు నుండి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూ భారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. నాయకుల స్వార్థం కోసం గాని, వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని, పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని, కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంతీయ, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

- పార్ట్- బి లో ఏడు లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం
- అబాదీ ఇళ్లకు కూడా డాక్యుమెంట్లు
- త్వరలో భూభారతి టోల్‌ఫ్రీ నెంబర్
- గిరిజన ప్రాంత సమస్యలపై కమిటీ ఏర్పాటు
- ప్రభుత్వం ఒక చట్టం రూపొందిస్తే ఆ చట్టం పేదవాడికి చుట్టంలాగా ఉండాలి
- ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుంది
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- తల్లికి బిడ్డకు ఎలాంటి సంబంధం భూమికి రైతుకు అలాంటి సంబంధం
- రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం
- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి సీతక్క
- ములుగు జిల్లాలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు ప్రారంభం
- హాజరైన మంత్రి పొంగులేటి, మంత్రి సీతక్క మంత్రి కొండా సురేఖ

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరించిన

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ**



**పాలకుర్తి ఏప్రిల్18/ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ సమావేశ పోస్టర్ ను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ ఆవిష్కరించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఉద్యమకారుల ప్లీనరీ సమా వేశం పోస్టర్ ను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ రాపాక సత్యనారాయణ ఆవిష్క రించడం జరిగినది. రాష్ట్ర కార్యదర్శి నల్లమాస రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ 21 సోమవారం రోజున ఉదయం 10 గంటలకు జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ సీతాఫల్ మండి సికింద్రాబాద్ లో జరిగే ప్లీనరీ సమావేశానికి ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ మొలుగూరి యాకయ్య గౌడ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ సంఘీ వెంకన్న యాదవ్, మాజీ దేవస్థానం చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, గుగులోత్ రాములు నాయక్,నారగోని ఎల్లయ్య, ఐరెన్ల మార్కండేయ, యతిపతి శ్రీకాంత్, కొత్తకొండ వాసు, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. 24

## ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**బయ్యారం, ఏప్రిల్ 18. ప్రజా జ్యోతి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం చోక్ల తండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని చోక్ల తండ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుల అకౌంట్ లో బోనస్ డబ్బులు జమ చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్,తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేల్పుల శ్రీను,బానోత్ రాము,శ్రీను,వల్లాల వెంకన్న, జక్కుల దేవేశ్వరరావు,రంగయ్య, తెజావత్ రాంచంద్ నాయక్,హుస్సేన్ ,కోండయ్య, సుధాకర్,మంగిలాల్, రవీందర్, వినోద్, సురేష్ పాల్గొన్నారు. 27

## 25 ఏళ్ల తరువాత పెళ్లి..పిల్లల ముందు పెళ్లి చేసుకున్న వేల్పుల అశోక్ దంపతులు..!

**సంగెం,ఏప్రిల్18 (ప్రజాజ్యోతి):** మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వేల్పుల అశోక్-సుజాత యాదవ్ దంపతులు కుటుంబ సభ్యుల సమక్షంలో 25వ పెండ్లి రోజు వేడుకలు అంగరంఘ వైభవంగా జరుపుకున్నారు. తల్లిదండ్రులు ఆశీస్సులు తీసుకొని కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ దంపతులు మాట్లాడుతూ.. మేము ఇంత సంతోషంగా ఉన్నమంట్టే పెద్దవాళ్లు చేసిన పుణ్యమని అన్నారు. గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. 28



# ఉత్సాహంగా గ్రామా గ్రామాల నుండి కదలి రావాలి

**వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు**



**చెన్నారావుపేట ఏప్రిల్18 (ప్రజా జ్యోతి)**

బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బాల్నే వెంకన్న మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కొత్త ఉత్సాహంతో బయలుదేరాలని పిలుపునిచ్చారు విజయవంతానికి గురించి దశా నిర్దేశం చేశారు. పండుగ వాతావరణంలో జరుగుతున్న ఈ సభ తెలంగాణ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించబోతోందని చెప్పారు అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని అన్నారు,బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తప్పు చేశామని ప్రజలంతా పశ్చాత్తాప పడుతున్నారని పేర్కొన్నారు అడగని పథకాలు సైతం ఆచరణలో అమలు చేసి చూపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. వరంగల్ సభకు వాహనాల ఏర్పాటు, సదుపాయాల సమీక్షించారు .అనంతరంఉమ్మడి పాపయ్యపేట, (ధర్మ తండ), అమ్మ తండ)బోజ్యేరు, (పుల్లయ్యపోడుతండ)ఎల్లయ్యగడెం, చెరువుకొమ్ము తండ,16 చింతల్ తండ,బోడ మాణిక్యం తండ, గ్రామ గ్రామాలు నుండి కార్యకర్తలు,ముఖ్య నాయకులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ జక్కా అశోక్ మండల సీనియర్ నాయకులు బోడ బద్దు నాయక్ . మండల యూత్ ఇంచార్జి కంది కృష్ణ చైతన్య .మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు,గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ కమిటీ నాయకులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు. 2

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇండ్లు కేటాయించాలని మంత్రులకు వినతి

**-ఐజేయు ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ఇంటి స్థలాలు డబుల్ బెడ్ రూం ఇండ్లు జర్నలిస్టులకు కేటాయించాలని (ఐజేయు)టియుడబ్ల్యుజే యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు జిల్లావెంకటాపూర్ లో భూభారతి కార్యక్రమం ప్రారంభోత్సవానికి విచ్చేసిన రెవెన్యూ,పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి,పంచాయతీ రాజ్,స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క,అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండ సురేఖ. ఎంపీ బలరాం నాయక్. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటిస్థలాలు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రులు ఈనెల చివరి వారంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు. ఇండ్లు మంజూరు చేయడం కోసం కృషి చేస్తామన్నారని తెలిపారు. జర్నలిస్టుల సేవలు అందించడంలో ముందుండి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్నారని అంటూ జర్నలిస్టుల సేవలను అభినందించారు. నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా ప్రజల సమస్యలు పరిష్కర కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని మంత్రులు అన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయు ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు బేతి సతీష్, గంపల శివకుమార్. సభ్యులు సాయిని శ్రీనివాస్. మాధరి సురేష్,పిట్టల మధు సూదన్. సృజన్. అఫ్జల్ పాషా,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలను ప్రతికటిద్దాం

**ఏఐయుకెఎస్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రభాకరన్న పిలుపు**



కొనసాగిస్తున్న నిదాన పద్ధతులను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పూనం ప్రభాకరన్న ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల ప్రథమ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభాకరన్న మాట్లాడుతూ దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు కట్టబెట్ట చూస్తున్నారని ఆరోపించారు. దేశంలోని రైతులు లక్షలాదిమంది ఢిల్లీ పట్టణాన్ని ముట్టడించి సుమారు సంవత్సరం పాటు ఢిల్లీ చుట్టూ నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అనేకమంది రైతులను మోడీ ప్రభుత్వం చంపడం కూడా జరిగిందని అయినా రైతులు పట్టు వదలకుండా ఉద్యమాన్ని మరింత ఉదృతం చేసి మోడీ ప్రభుత్వం మెడలు వంచిందని తెలిపారు. దీంతో మోడీ ఆ మూడు చట్టాలను వెనక్కుతీసుకున్నట్టుగా ప్రకటించి మళ్లీ మూడోసారి గద్దెనెక్కిన మోడీ అదే చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని దీంతో రైతులు అనేక తీర్ల నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ప్రకటించాలని, అదేవిధంగా వారికి అవసరమైన ఎరువులు, పురుగుమందులను, పనిముట్లను తక్కువ ధరకు అందించి వారిని ఆదుకోవాలని కోరారు. కవులు రైతు దారులకు నిర్దిష్టమైన చట్టాన్ని తీసుకువచ్చి వారికి ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. తడిసిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు లేనియెడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రైతు ఉద్యమాలను ఉదృతం చేస్తామని ప్రభాకరన్న హెచ్చరించారు. ఏక గ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక....కొత్తగూడ మండ ల అఖిలభారత ఐక్యరైతు సంఘం మండల అధ్యక్షులుగా కంగాల పాపన్న కొత్తగూడ, ఉపాధ్యక్షులుగా ఆకుతోట రామ్మూర్తి గుండం, ప్రధాన కార్యదర్శిగా ముద్రబోయిన కొమ్మన్న తిమ్మాపూర్, సహాయ కార్యదర్శిగా చిద్రబోయిన పాపన్న గుంజేడు, కోశాధికారిగా గుగులోత్ సోమ్లా పోలారం, కార్యవర్గ సభ్యులుగా గట్టి సారయ్య, రామచంద్రు ముష్మి, ఈసం వెంకటయ్య గుంజేడు, వాసం కుమ్మాలు గుండం, నంద తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు, సీనియర్ నాయకులు గొంది సమ్మన్న, నాగేశ్వరరావు, రాజబోయిన రాజు యాకన్న తదితరులు పాల్గొన్నారు. 20

## నిరుపేద మహిళ దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

**-అందజేసిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ టీం సభ్యులు**



**గణపురంఏప్రిల్ , 18(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణ పురం మండలం: నగరంపల్లి గ్రామం లోని నిరుపేద కుటుంబానికి చెందిన రాసమల్ల మంజుల గారు ఆర్థిక ఇబ్బం దుల వల్ల పురుగుల మందు తాగి చనిపో వడంతో ఆమె అంతక్రియలకు కూడా డబ్బులు లేని పరిస్థితి నెలకొనడంతో వారి నిరుపేద పరిస్థితి గురించి ఆ ఊరిలోని యువత ప్రొఫెసర్ జయశం కర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే స్పందించిన ప్రొఫెస ర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గారు వారి కుటుంబానికి 3,00 0 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి ఫౌండేషన్ ద్వారా పంపించడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఫౌండే షన్ గణపురం మండల అధ్యక్షులు వడ్ల యాదగిరి, ప్రధా న కార్యదర్శి మహబూబ్ పాషా, మేకల ఓంకార్ సభ్యులు పాల్గొన్నారు.

## మడిపల్లి లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**హసన్ పర్తి, ఏప్రిల్-18(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో ప్రగతి గ్రామ సమైక్య సంఘము ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి మరియు హసన్ పర్తి కిసాన్ సెల్ అధ్యక్షులు వట్టే శ్రీనివాసరెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ దాడి రాజీవ్ గాంధీ, మడిపల్లి గ్రామ అధ్యక్షులు మాచర్ల మహేందర్, జంపాల రమేష్, జక్కుల రవీందర్, నీలకంఠం సంఘం అధ్యక్షురాలు కందికొండ శిరీష, సిఏ ముంజ స్వరూప, సభ్యులు జంపాల రమాదేవి, ముంజ లాస్య,ఏపీఎం ప్రభాకర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు



**హసన్ పర్తి, ఏప్రిల్-18(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ రోమన్ కాథలిక్ చర్చిలో ఫాదర్.కె.బాలరాజు, సుపీరియర్ స్వర్ణ ,ఉపదేశి.బొ్ర.రాజశేఖర్, సంఘ పెద్దలు,సంఘస్థుల ఆధ్వర్యములో గుడ్ ఫ్రై డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిధిగా నేదునూరి సునీల్,ఎ్ర.ప్రకాష్, బాషబోయిన.కుమారస్వామి, కలవచర్ల సుదర్శన్,చర్చి సంగస్థులు మరియు ప్రజలు తధితరులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ల11కేవీ లైన్ వైర్ లను షిఫ్టింగ్ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి



**ఆత్మకూరు, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):**
11కేవీ లైన్ వైర్ లను షిఫ్టింగ్ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామంలో ఇండ్లపై నుండి వెళ్తున్న కరెంట్ 11కేవీ లైన్ వైర్ లను షిఫ్టింగ్ చేసే కార్యక్రమాన్ని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ప్రారంభించారు. విద్యుత్ అధికారులతో కలిసి నూతన కరెంటు స్తంభాలను జనావాసాలకు దూరంగా నాటించారు. ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్డిఎఫ్ నిధులనుండి 1కోటి 41 లక్షల 98 వేలు నిధులు వెచ్చించామని అన్నారు. నీరుకుల్ల గ్రామంలో అర్షం కుమారస్వామి అన్నదాత ఫర్టిలైజర్ షాప్ వర్షానికి నీలమట్టం కాగా వారి షాప్ ను ఎమ్మెల్యే పరిశీలించి, ప్రభుత్వం నుండి అందాల్సిన ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. నీరుకుల్ల క్రాస్ రోడ్ వద్ద గల ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారికి 100 గజాల ఇంటి స్థలాన్ని పంపిణీ చేసి, ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దబోతున్నామని తెలిపారు.

# దివ్యాంగులకు వీల్ చైర్ల పంపిణీ

**- దాతలకు ధన్యవాదాలు తెలిపిన ఎండి అజీమ్**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):**
వరంగల్ నగరంలోని కాశికుంట ప్రభుత్వ పాఠశాలలో బోగ్గరపు రామకృష్ణ ఆధ్వర్యంలో బాల్య మిత్రులు, కుటుంబ సభ్యుల దాతల సహాయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6 మంది నిరుపేద ఫ్లోర్ వాకర్ వికలాంగులకు శుక్రవారం వీల్ చైర్ లను మరియు ఒకరికి చంక కర్రలను ఉచితంగా ఇవ్వడం జరిగింది. దాతల సహాయంతో నిరుపేద వికలాంగులకు ఉచితంగా వీల్ చైర్లు ఇప్పిస్తూ వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న రామకృష్ణకు మరియు వారికి సహకరిస్తున్న దాతలకు, వారి కుటుంబ సభ్యులకు వికలాంగులు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు వీరు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. నవ తెలంగాణ వికలాంగుల ఫోరం దివ్యాంగ రాష్ట్ర నాయకులు ఎండి అజీమ్, జిల్లా నాయకులు బండి చక్రపాణి, గై సతీష్, బత్తిని రాజు, పోరండ్ల సంపత్, బైల గోపి మరియు కాశి కుంట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు సిబ్బంది మరియు రఫీ పాల్గొనడం జరిగింది.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకే ఈ పాదయాత్ర



**శాయంపేట ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :**
ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకే రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రకు పిలుపునిచ్చాడని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని పత్తిపాక గ్రామంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. అదేవిధంగా గాంధీజీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చింద న్నారు. మండల అధికారులు, ఎమ్మార్వో సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర,మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటరాజు రెడ్డి, మాజీ సర్పంచి చిట్టి రెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఐలయ్య, సీనియర్ నాయకులు జంగారెడ్డి, కృష్ణమూర్తి, హైదర్, రమేష్, మహేష్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల తూకంలో అవకతవకలు జరిగితే సహించేది లేదు, ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



**శాయంపేట ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి:**
వడ్ల కొనుగోలు కేంద్రాలలో వడ్ల తూకంలో అవకతవకలు జరిగితే సహించేది లేదని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని గట్లకనిపర్తి, మైలారం, పెద్దకోడేపాక, జోగంపల్లి, కొప్పుల వసంతాపూర్, సూర్యనాయక్ తండా, కాట్రపల్లి, ప్రగతి సింగారం, నేరేడుపల్లి, పత్తిపాక, శాయంపేట, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎటువంటి అక్రమాలు చేయకూడదని, మిల్లు యజమానులు రైతులను మోసం చేయకూడదని సూచించారు. ఒకవేళ అక్రమాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు పండించిన వరి ధాన్యం కు కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయల ఇస్తున్నాం రైతులకు రుణమాఫీ చేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర, ఎమ్మార్వో సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, చంద్ర ప్రకాష్, చక్రపాణి, రవీందర్, కృష్ణమూర్తి, చిందం రవి, భాస్కర్, తదితరులు మండల అధికారులు, పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన



**బయ్యారం:ఏప్రిల్. 18.ప్రజా జ్యోతి**
వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ముస్లింలు,మైనారిటీ సంఘాలు శుక్రవారం శాంతియుత నిరసనలు తెలిపాయి. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు. ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించి సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ వక్ఫ్ బోర్డు గతంలో వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించింది, దీనిని ముస్లిం సమాజం, వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే "తిరోగమన చర్య"గా పేర్కొంది. ఈ బిల్లు వక్ఫ్ బోర్డు స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తుందని, వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తుందని వారు ఆరోపించారు. సవరించిన వక్ఫ్ చట్టంలోని అతిపెద్ద నిబంధన ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో, చేర్చడంపై ప్రధానంగా ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ చర్య వలన ముస్లింలు తమ మతాన్ని ఆచరించే స్వేచ్ఛను దెబ్బతీస్తుందని వారు ఆరోపిస్తున్నారు ఇదే విషయం సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ముస్లిం మత పెద్దలు మహమ్మద్ షరీఫ్, షేక్ బాబా, షేక్ ఖాసిం పీరా, షేక్. జిలాని, షేక్ యాకుబ్ పాషా(మటన్ ), షేక్ యాకుబ్ పాషా(యల్. ఐ. సి ), షబ్బీరుద్దీన్, మహమ్మద్ గౌస్, షేక్ బడా సయ్యద్, మహమ్మద్ సలీం, షేక్ లతీఫ్, సయ్యద్ మౌలా, జహంగీర్ పాల్గొన్నారు. 9

# నాసా కాంటెస్ట్ లో జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్న విద్యార్థులు

**హనుమకొండ, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):**
నాసా కాంటెస్ట్ లో అశోక వనం ప్రాజెక్ట్ (ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్ మెంట్ కాంటెస్ట్ రిజల్ట్స్ 2025) జాతీయ స్థాయిలో నిర్వహించిన టువంటి పోటీలలో హనుమకొండ శ్రీ చైతన్య సి.బి.ఎస్.ఇ స్కూల్ విద్యార్థులకి జాతీయలో స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్ మెంట్ కాంటెస్ట్ లో జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతిని సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాగే అన్ని రంగాలలో రాణించి పాఠశాల యాజమాన్యానికి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుక రావాలని ఆకాంక్షించారు. అకాడమిక్ డీన్ బైరు శ్రీరామ్ ప్రసాద్ మాట్లాడుతూ నాసా ఆధ్వర్యంలో ఎన్ ఎస్ఎస్ స్పేస్ సెటిల్ మెంట్ కాంటెస్ట్ లో మా పాఠశాల విద్యార్థులు స్పేస్ హెూటల్ అనే అంశం పైన చేసిన అశోక వనం అనే ప్రాజెక్ట్ ప్రథమ బహుమతిగా జాతీయ స్థాయిలో ఎంపిక కావడం గర్వంగా ఉందని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్



శ్రీధర్, పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఏజిఎం పి.రాజేశ్వర్ రెడ్డి, జెడ్ఏసి శివ కోటేశ్వరరావు, నాసా ఇంచార్జ్ పి.శశి కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం



**చెన్నారావుపేట ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి)**
రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాల మేరకు, చెన్నారావుపేట మండలంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందు తల్లి తెలంగాణ బొమ్మ దగ్గర పాలాభిషేకం చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ చెన్నారావుపేట మండల అధ్యక్షురాలు, పైస రజిత అధ్యక్షతన, ముఖ్య అతిథులుగా విచ్చేసిన, ఎమ్మార్పీఎస్ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆకులపల్లి ఉప్పలయ్య, మాట్లాడుతూ' ఏబిసిడి వర్గీకరణ పార్లమెంట్లో ఆమోదం తెలిపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,కి పాలాభిషేకం చేయడం జరిగింది, ఎమ్మార్పీఎస్ రాష్ట్రం తరఫున తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు, రాజకీయ నిబద్ధతకు నిదర్శనమైన వ్యక్తి, మంత్రి పదవీకి అర్హతలో ప్రథముడైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవీ ఇచ్చి గౌరవించాలని తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా వున్న మంత్రి పదవులను భర్తీ చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకునికి మొదటగా ప్రాధాన్యత మాధవ రెడ్డికి నివ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం దొంతి మాధవరెడ్డి 40 ఏళ్లుగా చేసిన త్యాగాన్ని హైకమాండ్ గుర్తించి మంత్రి పదవీని కట్టబెట్టాలన్నారు. నర్సంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి, సొసైటీ చైర్మన్, డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కష్టపడిన సీనియర్ నాయకుడిని హైకమాండ్ గుర్తించాలన్నారు, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ లను కోరారు, పాల్గొన్న, దుగ్గొండి మండల అధికార ప్రతినిధి నల్ల బాబు, జంగిలి సమ్మక్క, ఆకుల పెల్లి లలిత, బొమ్మ కంటి శ్యామల, వసంత, తదితరులు పాల్గొనడం జరిగింది,

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 18**
గణపురం మండల కేంద్రానికి చెందిన నారగాని మాధవి,శ్రీధర్ గౌడ్ ల కుమార్తె అమూల్య ,శ్రీకాంత్ గౌడ్‌లిల వివాహ వేడుకకు హాజరై శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట గణపురం మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి ముత్యాల రాజయ్య, మండల యూత్ నాయకులు పోశాల మహేష్ గౌడ్, రాజ పురోహిత్ గణేష్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 18**
గణపురం మండల కేంద్రానికి చెందిన నారగాని మాధవి,శ్రీధర్ గౌడ్ ల కుమార్తె అమూల్య ,శ్రీకాంత్ గౌడ్‌లిల వివాహ వేడుకకు హాజరై శుక్రవారం బిఆర్ఎస్ నేతలు నూతన వధూవరులను ఆశీర్వదించారు. పోలుసాని లక్ష్మీనరసిం హారావు, మోతె కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోఒడ్డి పూర్ణచంద్రా రెడ్డి, గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్,బబ్లుగౌడ్, హఫీజ్ పాల్గొన్నారు.

# "జై బాపు..జై బీమ్..జై సంవిధాన్"..నినాదాలతో మారుమోగిన తిమ్మాపురం

-ప్రజాస్వామ్య రక్షణే జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ లక్ష్యం..!

-రాజ్యాంగా పరిరక్షణ అందరి బాధ్యత

-మండల ఇంచార్జి యాకుబ్ అధ్యక్షులు మాధవరెడ్డి

**సంగెం,ఏప్రిల్18(ప్రజాజ్యోతి):**
రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని,ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోళ్లేటి మాదవరెడ్డి ఇంచార్జి మాసాని యాకుబ్ అన్నారు.మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దబ్బేట సారంగపాణి ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రగా బస్టాండ్ నుండి గ్రామ పంచాయతీ వరకు పాదయాత్రగా చేరుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని,అంబేద్కర్,గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.అమిత్ షా అంబెడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కందగట్ల కళావతి–నరహరి,నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్ గౌడ్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ మెట్టుపల్లి రమేష్,మడత కేశవులు,మైనార్టీ సెల్ అధ్యక్షులు పాషా,బిసి సెల్ అధ్యక్షులు గోపతి రవి యాదవ్,మాజీ సర్పంచులు మాదినేని రాంరెడ్డి,బొల్లబోయిన కిషోర్ యాదవ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దబ్బేట రాజు,కొలకనూరి యాకయ్య,యూత్ గ్రామ అధ్యక్షులు ఉడుత అనిల్ యాదవ్,నాయకులు పోశాల ప్రభాకర్,మాదినేని హరిశంకర్,కాగితాల ధర్మయ్య,వెంకట్రాజం, సాయిలు,మహిళా సంఘం సభ్యులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# సమాజ నిర్మానంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- వార్తలతో పాటుగా ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

-సీనియర్ జర్నలిస్టు లచ్చన్నను పరామర్శించిన విప్,ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్



**మరిపెడ,ఏప్రిల్18(ప్రజాజ్యోతి)**
సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని,ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా ఉన్న జర్నలిస్టులు వార్తా సేకరణలతో పాటుగా ఆరోగ్యం పై కూడా శ్రద్ధ వహించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్ అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సీనియర్ జర్నలిస్టు జిన్నా లచ్చయ్యను శుక్రవారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకుని విచార వ్యక్తం చేశారు. స్వతహాగా వైద్యుడు కావడంతో రిపోర్ట్స్ చూసి విశ్రాంతి తీసుకోవాల్సిందిగా సూచించారు. జర్నలిస్టులు సమాచార సేకరణతో పాటుగా విధిగా ఆరోగ్యాన్ని కూడా కాపాడుకో వాలని,లచ్చయ్య త్వరగా కోలుకొని తిరిగి ప్రజలకు వారి వార్త సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు లచ్చయ్యకు అందించారు. ఆయన వెంట మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, గండి రమేష్,మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా,ప్రధాన కార్యదర్శి రాంపల్లి వీరాంజి,ప్రెస్ క్లబ్ సభ్యుడు బోడపట్ల వెంకన్న,కాంగ్రెస్ యువ నాయకులు శ్రీను,జాటోతు సురేష్ పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



**మరిపెడ,ఏప్రిల్18(ప్రజాజ్యోతి)**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ సి ఎం చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి నుండి మొదలుకొని కార్గిల్ స్థూపం వరకు సిలువతో ప్రదర్శన నిర్వహించారు. ఏసుక్రీస్తును సిలువ వేసిన దినము ప్రపంచ చరిత్రలోనే అతి ప్రాముఖ్యమైన దినంగా గుడ్ ఫ్రైడే గా వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. నేడు ప్రతి క్రైస్తవుడు మానవుడు క్రీస్తును పోలి ఆయన చూపించిన మార్గంలో ప్రయాణించాలి పాపక్షమాపణ ప్రేమ సోదర భావం ఐక్యతలు జీవించాలని క్రైస్తవ మత ప్రబోధలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సురేష్,సిస్టర్స్ ప్రిన్సిపల్ డీనా మదర్,షీనా,సిస్టర్స్, సంఘ పెద్దలు బొడ్డు ఆనందరావు, జిల్లపల్లి రాజు,మెరుగు సంజీవ, సల్వాది,పాండు,బెన్నీ థామస్,భాస్కర్ రెడ్డి, బాలు,జిల్లా పల్లి రంజిత్,చందు, ప్రేమ్,పాల్గొన్నారు.

# జల్సాలకు అలవాటు పడి.. డీజిల్ దొంగతనం చేసి పారిపోతున్న యువకుల అరెస్ట్

**పరకాల, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):**
జల్సాలకు అలవాటు పడి.. అడ్డ దారిలో సంపాదించాలనే తపనతో కొందరు యువకులు డీజిల్ దొంగతనం చేసి పారిపోతుండగా పరకాల పోలీసులు ఎంతో చాక చక్యంగా పట్టుకున్నారు. పరకాల లోని హుజురాబాద్ రోడ్ లో గల హెచ్పి పెట్రోల్ బంకులో మార్చి 25 న తెల్లవారు జామున కియా సైరియస్ కార్లో వచ్చి రెండు క్యాన్లలో డిజిల్ పోయించుకుని.. ఫోన్ పే చేస్తామంటూ డబ్బులు ఇవ్వకుండా పారిపోయిన వారిపై పరకాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనది. అలాగే రాయపర్తి పెట్రోల్ బంకులో మరియు జఫర్గడ్ పెట్రోల్ బంకులలో ఇలాగే డీజిల్ కొట్టించుకొని డబ్బులు ఇవ్వకుండా పారిపోయి నట్టు పోలీసుల దర్యాప్తులో బయట పడింది. శుక్రవారం పరకాల పోలీసులు వారు అరెస్ట్ చేయడం జరిగింది. 1)ఏనుగుల రంజిత్/సాంబ రెడ్డి /గీసుకొండ2)రేవూరి నవీన్ రెడ్డి /రవీందర్ రెడ్డి /ఆత్మకూర్ 3)కోడి రెక్కభరత్ చంద్ర/నాగేందర్/నల్గొండ జిల్లా ఎక్కడ శెట్టిపాలెం గ్రామానికి చెందిన వారిని అరెస్ట్ చేశారు. నిందితుల నుండి కియా సైరోయిస్ కార్, 4 సెల్ ఫోనులు, 12500/– రూపాయలు నగదు సీజ్ చేసినట్టు పోలీసులు తెలిపారు. 42

## రాయపర్తి బస్టాండ్లో ప్రయాణికుల సౌకర్యం కోసం బెంచీలను బహుకరించిన ఎస్సార్.అర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యం కోసం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ఆధ్వర్యంలో బెంచిలను ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేయగా శుక్రవారం వాటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు నరసింహానాయక్ , మాజీ సర్పంచ్ గా గారే నరసయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామచందర్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి.**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన తాజా మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ కుమార్తె శ్రీ కల్పన – ప్ర ప్రసాద్ వివాహం కిష్టపురం క్రాస్ రోడ్డు వి. ఆర్ గార్డెన్స్ లో జరుగగా ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు. రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు , ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మునావతి నరసింహ నాయక్, కుందూరు రామచంద్రారెడ్డి, అనిమిరెడ్డి, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణ త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

**మహాముత్తారం/కాటారం. ఏప్రిల్ 18. ప్రజాజ్యోతి**

మానవాళిని పాపాల నుంచి రక్షించడం కోసం ప్రభువైన యేసుక్రీస్తు తన ప్రాణాలను అర్పించిన రోజు గుడ్ ఫ్రైడే అని పాస్టర్ సురేశ్ అన్నారు. శుక్రవారం సియోన్ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు . పాస్టర్ సురేశ్ మాట్లాడుతూ మానవుల పాపాల నుంచి విముక్తి కలిగించడం కోసం యేసు క్రీస్తు తనని తాను సంతోషంగా త్యాగం చేసుకున్న రోజు గుడ్ ఫ్రైడే అని గుర్తు చేశారు. యేసుక్రీస్తు శిలువపై వ్రేలాడి ఉండగా ఆయన చివరిసారిగా మాట్లాడిన ఏడు మాటలను గుడ్ఫ్రైడే రోజు క్రైస్తవులు గుర్తు తెచ్చుకుని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని తెలిపారు. క్రీస్తు తాను భూమిపై బతికున్న రోజుల్లో ఎన్నో బోధనలు చేశారు. అందులో ముఖ్యమైనది తమ పొరుగువారిని ప్రేమించి, వారి తప్పులను క్షమించాలని హిధ బోధ చేశాడని తెలిపారు. ప్రేమ, సహనం, శాంతి, క్షమాపణ ఈ నాలుగు గుణాలే క్రీస్తు చూపిన మార్గాలు. ఈమార్గాలను అనుసరించడమే క్రీస్తు పట్ల చూపే నిజమైన భక్తి అని పేర్కొన్నారు. సంఘ సభ్యులు వెంకటస్వామి రవీందర్ ఎల్లయ్య లస్మయ్య అనిల్ పాల్గొన్నారు.

## ఈ నెల 27న నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**రాయపర్తి, ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోబిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు మునావతు నరసింహానాయక్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కి ప్రజలు భారీగా తరలిరావాలని కోరుతూ జన సమీకరణ కోసం సన్నహక సమావేశం నిర్వహించినారు, ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ నాయక అధ్యక్షత వహించగా మాజీమంత్రి పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి రజతోత్సవ మహా సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపాలి అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటాను అన్నారు. అంతర్గతగాదాలను విడి పార్టీ కోసం సైనికుల పని చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు



నరసింహ నాయక్, కార్యదర్శి పూస మధు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి , పార్టీ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ భోగ్ బండార్ విజయవంతం చేయాలి

**- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్**

**మరిపెడ, ఏప్రిల్18(ప్రజాజ్యోతి)**

ఈ నెల 20వ తేదీన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రలోని నిర్వహించే సద్గురు సంత్ సేవాలాల్ భోగ్ భండారో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రు నాయక్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింసా వాదిగా, సమాజంలో చైతన్యం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అన్నారు. జీవ హింస వ్యతిరేకంగా



ప్రజలంతా ఏకదాటిపై ఉండాలని కోరిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా బోగ్ భండారో కార్యక్రమానికి గుర్తింపునిచ్చి నిధులు కేటాయించిందన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఆదివారం 20వ తేదీన ఉదయం 9 గంటలకు ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడుతోందన్నారు. ఈ పండుగకు నియోజికవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెదబోయిన ఐలమల్లు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీను, యువ నాయకులు శ్రీను, జాటోతు సురేష్, తదితరులున్నారు.

## రబీ ధాన్యంపై రైస్ మిల్లర్స్ సమస్యలు పరిష్కరించాలి

**- మంత్రి పొంగులేటికీ వినతిపత్రం అందజేసిన బాదం ప్రవీణ్**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**

రబీ సీజన్ లో వచ్చే సన్న ధాన్యం బాయిల్డ్ రైస్ మాత్రమే అవుతుందని, రా రైస్ కాదని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సుకు హాజరై వెళ్తున్న సమయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కలిసి వారి సమస్యలు వివరించి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ వేసంగి(రబీ)సీజన్ లో వచ్చే సన్నధాన్యం కు ప్రభుత్వం రూ. 500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటున్న గొప్ప ప్రభుత్వమని, ఈ సీజన్ లో వచ్చే సన్నధాన్యం దొడ్డుధాన్యం ఏదైనా బాయిల్డ్ బియ్యంగా మాత్రమే అవుతాయని, ఏదేని ధాన్యం కొంత రా రైస్ అయినా అవి తినడానికి అన్నం సరిగా కాదని అన్నారు. ప్రభుత్వ ఉద్దేశ్యం పేద ప్రజలకు సన్న బియ్యం ఇవ్వాలనే సంకల్పం గొప్పది అని అన్నారు. రబీలో సేకరించిన ధాన్యం అన్నం కాక అటు ప్రభుత్వం ఇటు మిల్లర్లు బదనాంఅవుతారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాబినెట్ మీటింగ్ లో చర్చించి ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటామని సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తోపాటు గౌరవ అధ్యక్షుడు పల్లెపాటి సమ్మిరెడ్డి, రైస్ మిల్లర్లు అనిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున మిల్క్ పార్లర్ ను ప్రారంభించిన డైరెక్టర్ గణేష్ రావు



**సంగెం, గీసుగొండ, ఏప్రిల్18 (ప్రజాజ్యోతి):**

మండలంలోని మచ్చపూర్ గ్రామంలో నాగార్జున మిల్క్ పార్లర్ ను శుక్రవారం రోజున డైరెక్టర్ పుల్లూరి గణేష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ రావు మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాలు గా గ్రామీణ ప్రాంతాలలో గల రైతుల నుండి స్వచ్ఛమైన పాలను సేకరించి శుద్ధిచేసి పాలు పాల ఉత్పత్తులను తయారు చేసి పాలు అందిస్తుందన్నారు. రాష్ట్రంలో మంచి పేరు తెచ్చుకొన్న నాగార్జున డైరీ పలు సేవా కార్యక్రమాలను అమలుపరుస్తూ, వినియోగదారులకు అందుబాటులో ఉంటూ ముందుకు కొనసాగుతుందని తెలిపారు. స్థానిక మాజీ సర్పంచ్ ప్రకాష్, సంగెం మండల బిసి సంఘం అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్, సిఈఓ బారాజు కృష్ణప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ మంద సంపత్, టీం లీడర్ మల్లేష్, వేణుగోపాల్, వినయ్, రాజు, నవీన్, కుమారస్వామీ, పాల్గొన్నారు. 18

# అర్హత లేని నకిలీ డాక్టర్లను పట్టించుకునే అధికారులు కరువు

**-మండలంలో రోజురోజుకు పెరిగిపోతున్న నకిలీ వైద్యులు..**

**-విచ్చలవిడిగా హయర్ యాంటీబయాటిక్ వాడకాలు..**

**-అమాయక గ్రామీణ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులు**

**-నకిలీ వైద్యులపై చర్యలేవి..? చోద్యం చూస్తున్న డిఎంహెచ్వో ఉన్నత అధికారులు..**



**పర్వతగిరి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)** వారు ఎంబిబిఎస్ డాక్టర్లు కాదు.. ఎండిలు అంతా కన్నకాదు.. కనీసం రష్యన్ ఎండి కూడా లేదు.. అయినా వారు క్లినిక్ లలో ప్రతిరోజు 10 నుంచి 20 కి పైగా ఓపిలు, ఆ క్లినిక్ లలో అడ్మిట్ లు సైతం ఉంటాయి. అంతేకాదు ఒక అసిస్టెంట్ ను కూడా పెట్టుకొని వైద్యం చేస్తూ, పేద ప్రజలను నుండి అందినకాడికి దోచుకుంటున్న శంకర్ దాదా ఆర్.ఎం.పి. లపై ప్రత్యేక కథనం.. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాలలో నేమ్ బోర్డు లేకుండ క్లినిక్ లను గత కొంతకాలంగా నిర్వహిస్తున్నారు. ఈ క్లినిక్ లను పదవ తరగతి చదివిన వ్యక్తులు ఏకంగా ఎంబిబిఎస్, ఎం.డి జనరల్ డాక్టర్ రేంజిలో ఏర్పాటు చేసి ప్రతిరోజు సాధారణంగా 10 నుంచి 20 వరకు ఒపి చూస్తుంటారు. ఈ ఆర్.ఎం.పి లు ఓపి చూడడమే కాకుండా సీతారామయ్య చిట్టీలపై మెడిసిన్ కూడా ఎంబిబిఎస్ డాక్టర్ రేంజ్ లో రాసి, అదే క్లినిక్ లో ఏర్పాటు చేసిన మెడికల్ షాప్ లో కొనుగోలు చేయమంటారు. ఈ క్లినిక్ లలో చిన్నపిల్లల దగ్గర నుండి 60, 70 ఏళ్ల పేషంట్లవరకు కూడా నిత్యం ట్రీట్మెంట్ చేస్తుంటారని అక్కడ ఉన్న స్థానికులు చెప్తున్నారు. వారు చదివిన చదువుకు చేస్తున్న వైద్యానికి సంబంధం లేకున్నా, అనారోగ్య కారణాలతో క్లినిక్ లకు వచ్చే పేషంట్ల నుండి కొందరు రక్త పరీక్షలు, మెడిసిన్, బెడ్ ఛార్జ్, డాక్టర్ ఫీజ్ పేరుతో దోచుకొని వారి జేబులకు చిల్లు పెడుతున్నారు.

### పట్టించుకోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పలు సబ్ ఆరోగ్య కేంద్రాలు ఉన్నను ఎంబిబిఎస్ రేంజ్ లో దర్జాగా పలువురు ఆర్ఎంపి లు క్లినిక్ లను నడుస్తున్నప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు పూర్తిస్థాయి సమాచారం ఉన్నను, ఈ క్లినిక్ లపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆశ్చ ర్యాన్ని వ్యక్తపరుస్తున్నారు. విచిత్రం ఏమిటంటే కొన్ని క్లినిక్ల కోసం చుట్టు దాదాపు పది గ్రామాల నుండి పేషెం ట్లు రావడం ద్వారా ప్రతిరోజూ పది ఒసిలు, ఆరు ఐబిలు లాగా సాఫీగా క్లినిక్ లను నడుస్తున్నారని ప్రజలు చెప్పకనే చెప్తున్నారు. సాధారణ టైం లోనే ఈ క్లినిక్ కి ఎంతో మంది పేషెంట్లు వచ్చిపోతుంటారు. అదే ఏదైనా సీజనల్ వ్యాధులు వస్తే, 50 కి పైగా ఒపి లు ఉంటారని, కనీసం అక్కడ ఐదు నిమిషాలు నిలబడేందు కు కూడా స్థలం లేకుండా పేషెంట్లు కిక్కిరిసిపోతారని స్థానికులు పేర్కొం టు న్నారు. ఇలాంటి క్లినిక్ లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎందు కు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు మండల ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని ఆర్ఎంపీల ఇళ్లలో నిర్వహించే ప్రత్యేక మెడికల్ షా పులను తనిఖీలు చేసి, తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు, రోగులు వేడుకుంటున్నారు. విచిత్రం ఏమిట ంటే వరంగల్ డిఎంహెచ్ఓ, డిప్యూటి డిఎంహెచ్ఓ ఇద్దరూ కూడ మండల కేందంలోని పి. హెచ్.సి సందర్శించిన ప్పుడు కూడా ఈ క్లినిక్ లను సందర్శిం చకుండ ఉండటంలో స్థానిక ప్రజలు, చోటా నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. డిఎంహెచ్ఓ పట్టించు కోని యెడల రాష్ట్ర మెడికల్ అధికారు లకు మెయిల్ ద్వారా పిర్యాదు చేస్తామ ని స్థానికులు చెబుతుండటంతో ఎక్క డికి దారితీస్తుందో చూడాలి మరి.

## ఐదో రోజు కొనసాగిన జర్నలిస్టుల నిరాహార దీక్ష



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గ వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం ఐదో రోజుకు చేరింది. దేశాయిపేట లక్ష్మీ మెగా టౌన్షిప్ లో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద తూర్పు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఇట్టి దీక్షకు పలు రాజకీయ పార్టీల నేతలు, ప్రజా, కుల సంఘాల ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ న్యాయబద్ధంగా అర్హులైన నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ గత నాలుగు రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వ పెద్దల నుండి స్పందన లేకపోవడం బాధాకరం అని అన్నారు. ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్ ను అర్థం చేసుకొని వెంటనే దీక్ష శిబిరాన్ని సందర్శించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కంపెనీపై ప్రకటన చేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీ యువ మోర్చా బీజేవైఎం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేసే జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేనియెడల వరంగల్ కలెక్టరేట్ ముట్టడికి పిలుపులు ఇస్తామని హెచ్చరించారు. సంఘీభావం ప్రకటించిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యారా ప్రశాంత్, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి వలదాసు దుర్గయ్య, కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్, నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్ సంఘిభావం ప్రకటించారు. దీక్షలో సుమారు 100 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొలువు కేంద్రాలు ప్రారంభం



**పర్వతగిరి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల పరిధిలోని దౌలత్ నగర్, గుంటూరు పల్లి, చౌటపల్లి గ్రామాలలో ఏపిఎం తోట కృష్ణమూర్తి, వివిధ గ్రామాల రైతులు, మహిళా సంఘాల సభ్యులచే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ ఈ కొనుగోలు కేంద్రాలలో సన్న ధాన్య రకానికి 2320 ం500 బోనస్ కలిపి గవర్నమెంట్ ఇస్తుందని, కామన్ గ్రేడ్ కి 2300 రూపాయలు ఇస్తున్నారని తెలిపారు. రైతులు కూడా ధాన్యాన్ని తాలు లేకుండా, తేమ 17 శాతం ఉండేలా చూసుకున్న తర్వాతనే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, అలాగే కొనుగోలు కేంద్రము నిర్వాహకులకు రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు సీసీ లు కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి స్థల పరిశీలన



**బయ్యారం, ఏప్రిల్ 18. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక (చెరువు) ఊర కుంటా పరిధిలో భారత దేశ మొట్ట మొదటి మహిళ మాజీ ప్రధాని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరా గాంధీ" విగ్రహా ప్రతిష్టకు శుక్రవారం స్థల పరిశీలన చేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ అతి త్వరలో దానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా విగ్రహా ప్రతిష్టకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. కారుబోతుల రాంమ్మూర్తి, చల్లా సురేష్, కడియాల వెంకట్రామ య్య, పుల్లూరి బాలరాజు, చెరుకుపల్లి రవి, పేరెల్లి నరసయ్య, సీతారాములు, దేశిని నాగేష్, గట్టు శ్రీను, ఈసం రాంమ్మూర్తి, బొమ్మ కంటి రాంబాబు, సపవట్ రాందాస్, పెనుగొండ పుల్లయ్య, మొండితోక యాకుబ్, కొల్లిపాక రవి, బోడ సాయి, గంగావత్ రాంకి, పసుపులేటి సతీష్, భూక్య బాలకృష్ణ, బుర్ర దుర్గారావు, మాచర్ల సుక్కయ్య, మాదారపు వీరేందర్, బాదావత్ వెంకన్న, కృష్ణ, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**రైతులకు హార్వెస్టర్ ద్వారా వరి కోత విధానంపై అధికారులు అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**నెక్కొండ ఏప్రిల్18( ప్రజా జ్యోతి)** నెక్కొండ మండలం, గోట్లకొండ గ్రామంలో మహిళ సంఘాలచే నిర్వహించే గాయత్రి వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి లు పాల్గొని ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకాకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణా ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500/- రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరిత గతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలి. గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలం కాబట్టి వీలైనంతగా నీడలో ఉండాలని రైతులకు సూచించారు. ప్రజల సంక్షేమం,రైతు అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరి కోతలపై రైతులకు అవగాహన కల్పించి ప్యాడి క్లీనర్ లను పూర్తిస్థాయిలో ఉపయోగించి ధాన్యంలో తాలు లేకుండా , 17% మాయిశ్చర్ తగ్గకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. డి సి ఎస్ ఓ కిష్టయ్య, డి ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## బండారి అశోకుని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో శుక్రవారంబండారి అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, చిన్నాల ఉప్పలయ్య, చందు రాము మండల పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

